01ATP13FF.qxd:01ATP13FF.qxd 14/09/22 10:52 PM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 14 సెప్టెంబర్ 2022 పేజీలు : 04

# టిడిపి కమిటీలు, సమావేశాల్లో కార్యకర్తలకు గుర్తింపు ఎక్కడ..?

- నియోజకవర్గ ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్‌ను ప్రశ్నించిన కార్యకర్తలు
- అర్ధాంతరంగా ముగిసిన టిడిపి పోలింగ్ బూత్ కమిటీల సమావేశం
- చంద్రబాబును మరోసారి ముఖ్యమంత్రిని చేయటానికి సైనికుడిలా పోరాడుతా
- మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

**పామిడి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

కొంతమంది నాయకులు నియంతల్లా వ్యవహరిస్తూ వారికి ఇష్టమొచ్చిన వారిని కమిటీల్లో వేసుకుంటూ తెలుగుదేశం పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని నిజమైన కార్యకర్తలకు కమిటీల్లో, సమావేశాల్లో గుర్తింపు ఎక్కడుందని ఆపార్టీ గుంతకల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్‌ను కార్యకర్తలు ప్రశ్నించటంతో మంగళవారం పట్టణంలోని షాధీఖానాలో జరిగిన టిడిపి పోలింగ్ బూత్‌స్థాయి సమావేశం అర్ధాంతరంగా ముగిసింది. టిడిపి ఆవిర్భావం నుండి పని చేస్తున్నామని ప్రస్తుతం ఏర ్పడ్డ కమిటీలు, సమావేశాల్లో మాకు కనీస గుర్తింపు కరువయ్యిందని పట్టణానికి చెందిన కార్యకర్తలు ప్రశ్నించటం ఇదేక్రమంలో రూరల్ కార్యకర్తలకు కనీసం సమాచారం లేదని అయినప్పటికీ సమావేశానికి వచ్చినా ఇక్కడ ప్రధాన్యతను ఇవ్వకుండా నియంతల్లా వ్యవహరిస్తున్న కొంతమంది నాయకులు వారికి ఇష్టమొచ్చిన వారినే స్టేజీపైకి పిలుచి వారితోనే మాట్లాడిస్తూ సమావేశాలను మమా అనిపిస్తున్నారని నియోజకవర్గ ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్ దృష్టికి తీసుకెళ్తుండగా కొంతమంది వారిని నిలువరిస్తుండటంతో ఎవరు ఏమి మాట్లాడుతున్నారో అర్థంకాక అక్కడ గందరగోళం ఏర్పడగా ఆయన సమావేశం నుండి బయటికి వెళ్ళిపోయారు. దీంతో తెలుగుదేశం పార్టీ పట్టణ, రూరల్ ప్రాంతాల నాయకుల మధ్యనున్న అంతర్గతపోరు బహిర్గతమవ్వటం కొసమెరుపు. అసలు వార్డులు, పోలింగ్ బూత్ కమిటీలకు కన్వీనర్లు ఎవరో కూడా అంతుపట్టని విధంగా తయారైందని ఎవరిని ఎప్పుడు ఎవరు నియమించారో.. నియామం అయిన వారు కనీసం ఆయావార్డుల్లో ఉన్నారా.. మరి ఉంటే వారంతా కార్యకర్తలను ఎందుకు సంప్రదించటం లేదన్నారు. ఒకప్పుడు టిడిపికి కంచుకోట లాంటి పామిడిలో నాయకుల మధ్యనున్న విభేదాల కారణంగా ప్రస్తుతం ఆపార్టీ కనుమరుగయ్యే పరిస్థితులు దాపురిస్తున్నాయని అక్కడున్న కార్యకర్తలే బహిరంగంగా వాఖ్యానిస్తుండటం గమనార్హం. అంతకుముందు జరిగిన సమావేశంలో మాజీఎమ్మెల్యే జితేంద్రగౌడ్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి శూన్యంగా మారిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజదాని అమరావతిని విచ్ఛిన్నం చేయటానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మూడు ముక్కలాటతో రాష్ట్రాన్ని అదోగతి పట్టిస్తున్నారని విమర్శించారు. 1984లో ఎన్టీఆర్ టిడిపిని స్థాపించినప్పటి నుండి కార్యకర్తగా ఉంటూ ప్రస్తుతం ఇంతటి స్థాయికి ఎదిగానని తెలియజేస్తూ చంద్రబాబునాయుడుని మరోసారి ముఖ్యమంత్రి చేయటానికి సైనికుడిలా పోరాటం చేస్తానని ఈక్రమంలో కార్యకర్తలందరూ పార్టీ విజయమే లక్ష్యంగా ముందకు సాగాలని పిలుపునిచ్చారు. బిసిసెల్ అధికార ప్రతినిధి పవన్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ

మాకు గుర్తింపు ఎక్కడుందని జితేంద్రగౌడ్‌ను ప్రశ్నిస్తున్న టిడిపి కార్యకర్తలు

రాబోవు ఎన్నికల్లో దొంగ ఓట్లతో తిరిగి అధికారాన్ని చేపట్టేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విశ్వప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ దొంగ ఓట్ల రాజకీయానికి ఎక్కడికక్కడ అడ్డకట్ట వేయటానికి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పార్టీలో క్లస్టర్ విధానాన్ని తీసుకొచ్చారని అందువల్ల కమిటీల్లో నియామకమైన వారంతా ఓటర్ నమోదు, తీసివేత, వలస, మృతి చెందిన ఓటర్లపై దృష్టిని కేంద్రీకరించి ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేయాలన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుంతకల్లు మార్కెట్‌యార్డ్ మాజీచైర్మెన్ వెంకటేష్, జిల్లా కార్యదర్శి రాజేష్‌నాయక్, పామిడి క్లస్టర్ ఇన్‌చార్జ్ ఎం.హెచ్.లక్ష్మినారాయణరెడ్డి, పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వడ్డేశివ, రూరల్ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాసులు, మైనార్టీ కన్వీనర్ కొట్టం మాలిక్, ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖలంధర్, జిల్లా కార్యదర్శి రఫీ, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు రమేష్‌నాయక్, రామాంజనేయులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు జయకుమార్, నల్లబోతుల శ్రీనివాసులు, గుత్తి ఆత్మా కమిటీ మాజీచైర్మెన్ రామగిరి ఆనంద్, సీనియర్ నాయకులు పాళ్యం నారాయణస్వామి, పఠాన్ షేర్‌ఖాన్, కరూరు శివశంకర్, టి.టి.రమణ్‌రావు, బోయ సుంకప్ప, సూర్యనారాయణ, రంగముని, బాబావలి, మహబూబ్‌బాషా, వడ్డే సుధర్శన్, వెంకటేష్, దాస్, పోలింగ్ బూత్ కమిటీల కన్వీనర్లు తదిరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యం కావాలి

-జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

స్పందన గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

హాజరైన వివిధ శాఖల అధికారులు

**శ్రీసత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

స్పందన గ్రీవెన్స్ సమస్యలపై వచ్చే అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చేసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్‌తో పాటు డిఆర్‌ఓ కొండయ్య, స్పందన స్టేట్ కో ఆర్డినేటర్ హేమంత్, రెవెన్యూ కో ఆరిన్డనేటర్ సౌందులు స్పందనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామాన్య ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించి, వారి జీవితాల్లో వెలుగులు నింపడమే ధ్యేయంగా స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. స్పందన సమస్యల పరిష్కారంలో ఏర్పడుతున్న సందేహాలను నివృత్తి చేయడం కోసం ఈ ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అర్జీదారునికి సత్వర న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత అదికారులపై ఉందని, స్పందనలో పిటిషన్ పెట్టుకుంటే వెంటనే పరిష్కారం అవుతుందన్న నమ్మకాన్ని అర్జీదారుల్లో కల్పించాలన్నారు. సమస్యలు పరిష్కారం అయిన వెంటనే ఫోటోలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని, గ్రీవెన్స్‌కు సంబందించి పోటోల అప్‌లోడ్ శాతం తక్కువగా ఉందన్నారు. తాను స్వయంగా అర్జీదారులకు ఫోన్ చేస్తే కొంత మంది మాత్రమే స్పందిస్తున్నారని, అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపించాలన్నారు. రెవెన్యూ అధికారులు, సివిల్ కోర్ట్, ఆర్‌డిఓ, తహశీల్దార్ కోర్టులలో పెండింగ్‌లో ఉన్న విషయాన్ని అర్జీదారుడికి తెలియజేయాలని, అక్కడ క్లియరెన్స్ వచ్చేంత వరకు చేయడం కుదరదని చెప్పాలన్నారు. స్టేట్ కో ఆర్డినేటర్ శ్రీను మాట్లాడుతూ, ప్రజల సమస్యలను సరైన పద్ధతిలో స్పందన గ్రీవెన్స్ పరిష్కరించడం,అర్జీదారునికి సత్వర న్యాయం జరిగేలా చూడడం కోసమే స్పందన సమస్యల పరిష్కారంపైఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్పందన గ్రీవెన్స్ అర్జీలు రీ ఓపెన్ కాకుండా చూడాలని, పరిష్కారంలో ఫోటోలు అప్‌లోడ్ చేయడం చేయాలన్నారు. ప్రభుత్వ పతకాలకు సంబందించి గ్రీవెన్స్ నవవకం పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. స్పందనపై జిల్లాలోని డివిజన్ స్తాయిలో మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కదిరి, ధర్మవరం, పెనుకొండ డివిజన్ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలకు సంబంధించిన స్పందన గ్రీవెన్స్, రెవెన్యూ, సదరం, అన్ని రకాల గ్రీవెన్స్ ఎలా పరిష్కరించాలి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఏవైనా సందేహాలు ఉంటే స్పందన జిల్లా కో ఆర్డినేటర్‌ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ భాగ్యరేఖ, డిపిఓ విజయ్‌కుమార్, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, పట్టు పరిశ్రమల శాఖ జెడి పద్మమ్మ, డిఇఓ, కలెక్టరేట్ సూరింటెండెంట్‌లు, తహశీల్దార్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదల కడపు కొడుతున్న జగన్ ప్రభుత్వం

- వైసీపీ రాక్షస పాలనతో విసిగిపోయిన జనం - 2024లో టీడీపీదే అధికారం
- అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి పల్లె

అన్నా క్యాంటీన్ ద్వార పేదలకు భోజనం వడ్డిస్తున్న పల్లె

**నల్లమాడ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త,**

రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లను ధ్వంసం చేయడం ద్వార ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల కడుపు కడుతున్నారని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ధ్వజమెత్తారు. మండల కేంద్రం నల్లమాడలో మంగళవారం పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో పేదలకు అన్నా క్యాంటీన్ ద్వార భోజనం వడ్డించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.5లకే పేదలకు అన్నం పెడుతుంటే ఓర్వలేని జగన్‌మోహన్‌రెడ్డి పోలీసులు, వైసీపీ కార్యకర్తల ద్వార అన్నా క్యాంటీన్లను ధ్వంసం చేయడం విచారకరమన్నారు. అన్నా క్యాంటీన్లను కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేని పక్షంలో ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. పేదలకు పట్టెడన్నం కూడ పెట్టలేని ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది ఒక్క వైసీపీ ప్రభుత్వమే అన్నారు. వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు పూర్తిగా విసిగిపోయారని 2024 ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని ప్రజలు కోరుకుంటున్నట్లు పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలపై దౌర్జన్యాలు, అక్రమాలు, భూ దందాలు పెరిగిపోయి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలకు స్వస్తి పలకకపోతే టీడీపీ చూస్తూ ఊరుకునేది లేదని, తీవ్ర పరిణామాలు తప్పవని పాలకులకు హెచ్చరించారు. ప్రజల పక్షాన టీడీపీ ఎప్పుడు పోరాటాలు చేస్తుందని గుర్తుచేశారు. జగన్‌రెడ్డి ఖబడ్దార్ ఇకనైనా మీ రాక్షస పాలనకు స్వస్తి పలకండి అంటూ హితవుపలికారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పాలన సాగించాలని హితవు పలికారు. ఈ కార్యమంలో కన్వీనర్ మైలే శంకర, సర్పంచు ప్రభాకర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, సలాంఖాన్, అబ్బాస్‌ఖాన్, మైలేరామచంద్ర, దుద్దుకుంట గెన్‌రెడ్డి, ఇరుపాక్షిరెడ్డి, మంజునాథరెడ్డి, చిటి ్టబాల రాజారెడ్డి, బుట్టి నాగభూషణంనాయుడు, శ్రీరాములు, ప్రసాద్‌రెడ్డి, రమణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోన్‌యాప్‌ల ఉచ్చులో పడొద్దు

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - సైబర్ క్రైంపై ప్రత్యేక దృష్టి సారిద్దాం
- పోలీసులకు ప్రత్యేక శిక్షణ - అనంతపురం రేంజ్ డిఐజి రవి ప్రకాష్

డిఐజికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న డిఎస్పీ

**పెనుకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

లోన్ యాప్ ఉచ్చులో పడొద్దని అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం పెనుకొండ పోలీస్ స్టేసన్‌ను ఆయన తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యంత సులు వుగా రుణాలు ఇస్తున్నారన్న కారణంతో చాలామంది చిరు వ్యాపారులు వ్యక్తులు రుణ యాప్‌లను ఆకర్షి తులవుతున్నారు. రుణాలు తీసుకున్నాక అధిక వడ్డీలు, వివిధ రకాల అసంబద్ధమైన చార్జీల పేరిట యాప్ నిర్వహకులు రుణ గ్రహీతల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రజలు రుణాలు తిరిగిచెల్లించే విషయంలో యాప్ నిర్వహకులు దారుణంగా వ్యవహరిస్తున్నారని, రుణ గ్రహీతల ఫోన్ నుంచి వారి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి దుర్వినియోగం చేస్తున్నారన్నారు. రుణగ్రహీతల ఫోన్ నుంచి సేకరించిన ఫోటోలను మార్పింగ్ చేసి అశ్లీలమైన ఫోటోలు, వీడియో మార్పింగ్ వారి ఫోన్‌లోని కాంటాక్ట్ నెంబర్లకు పంపించి వేధిస్తు న్నారని ఆయన వివరించారు. ఇలాంటి చట్టబద్ధతలేని యాప్స్ నుంచి సులభ ంగా రుణాలు తీసుకుంటే ప్రజలు ఇబ్బందులకు గురికాక తప్పరన్నారు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి గుర్తింపు పొందిన బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల వద్ద మాత్రమే ప్రజలు రుణాలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ప్రజ లు చెప్పుడు మాటలు విని తమ వ్యక్తిగత సమా చారం తోపాటు బ్యాంకు, ఆధార్ సమాచారాన్ని ఎట్టి పరిస్థితు ల్లోనూ ఎవరికీ తెలి యజేయవద్దని ఆయన సూ చిం చారు. నకిలీ యాప్స్ నుంచి ప్రజలు అప్రతమత ంగా ఉం డాలని ఎవరైనా రుణాల విష యంలో వేదిం పులకు గురి చేస్తుంటే వెంటనే పోలీసులను ఆశ్రయించాలన్నారు. ఇలాంటి చట్టబద్ధత లేని యాప్స్ గూగుల్ ప్లేస్టోర్ నుంచి తలగించే ందుకు లేఖలు కూడా రాశామన్నారు. సైబర్ క్రైంపై ప్రత్యేక దృష్టి సారిచా మని అన్నారు. సైబర్ క్రైం కేసులు ఎలా ఎదుర్కోవాలో పోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. పోలీసు వ్యవస్థ బలోపేతంగా ఉంటే ప్రజలు సుఖ ంగా ఉంటారని ఆయన అన్నారు. ఈ సమావేంలో పెనుకొండ డిఎస్పీ ర మ్య, సీఐ కరుణాకర్, ఎస్ఐ రమేష్ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది, వాలెంటీర్ల పనితీరుపై ఎమ్మెల్యే అనంత అసంతృప్తి

- పనితీరు మార్చుకోవాలని సిబ్బందికి అనంత సూచన - రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పైప్‌లైన్ వేయాలని స్థానికుల వినతి

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేకు హారతి ఇస్తున్న మహిళ

**అనంతపురం సిటీ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

ఓ వైపు సంక్షేమం వివరిస్తూ.. మరోవైపు సమస్యలను ఆలకిస్తూ అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగించారు. మంగళవారం నగరంఓలని 2, 3 డివిజన్ల పరిధిలో కార్పోరేటర్లు నాగమణి, కుమారమ్మతో ప్రతి ఇంటికీ వెళ్లారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, వాటి వల్ల ప్రతి ఇంటికీ కలిగిన లబ్దిని వివరిస్తూ ప్రత్యేక బ్రౌచర్లను లబ్దిదారులకు అందజేశారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను నేరుగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు డ్రైనేజీలు, రోడ్లు, తాగునీటి పైప్‌లైన్ వేయించాలంటూ ఎమ్మెల్యే అనంతను కోరారు. దీంతో ఆయా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి సచివాలయం పరిధిలో అభివృద్ధి పనుల కోసం రూ.20 లక్షలు మంజూరయ్యాయని, ఆ నిధులతో పనులు చేపట్టాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ప్రధానంగా డ్రైనేజీ, రోడ్లకు సంబంధించి ఎస్టిమేట్లు తయారు చేయాలన్నారు. ఆయా డివిజన్లలో కొందరికి అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోవడాన్ని గుర్తించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాస్త మనసు పెట్టి పనిచేస్తే సాంకేతిక సమస్యలు తొలగి.. ఆయా కుటుంబాలకు పథకాలను అందించే అవకాశం ఉన్నా ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలు నివసించే ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్నామన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని, సాధ్యమైనంత వరకు వారికి మంచి చేయడానికి ప్రయత్నించాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన పథకాలతో నిరుపేదలు సైతం ఉన్నత విద్యనభ్యసించేలాచర్యలు తీసుకున్నామని తెలిపారు. సచివాలయ వ్యవస్థతో ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. అలాంటి సమయంలో కొందరి నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. సచివాలయ సిబ్బంది కూడా మానవతా దృక్పథంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ఎలా చేరవేయాలో ఆలోచించాలని, ఎక్కడైనా సాంకేతిక సమస్యలు ఉంటే వాటిని అధిగమించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా వాలెంటీర్లు పనిచేయాలన్నారు. తమ పరిధిలోని ప్రతి ఇంటికీ సంబంధించిన సమాచారం సచివాలయాల్లో ఉండాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా చూడాలని తెలియజేశారు. పలు ప్రాంతాల్లో వాలెంటీర్లు రావడం లేదని స్థానికులు ఫిర్యాదు చేయడంతో ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగిశాక ప్రత్యేకంగా సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లకు క్లాస్ తీసుకున్నారు. పద్ధతి మార్చుకుని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ గిరిజమ్మ, నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వైసిపి నాయకులు క్రిష్ణమూర్తి, పలువురు కార్పోరేటర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి కౌన్సిలర్‌ను అరెస్ట్ చేసిన సిబిఐ

మారుతిరెడ్డిని అరెస్ట్ చేసి తీసుకెళుతున్న సిబిఐ అధికారులు

**హిందూపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

హిందూపురం వైసిపికి చెందిన 21వవార్డు కౌన్సిలర్, అధికారపార్టీ ముఖ్యనాయకుడు మారుతిరెడ్డిని మంగళవారం సిబిఐ అధికారులు అరెస్ట్ చేశారు. సోషియల్ మీడియాలో న్యాయమూర్తులపై అభ్యంతరకరపోస్టులు చేశారన్న ఆరోపణలపై నమోదైన సుమోటో కేసుకు సంబంధించి సిబిఐ అధికారులు సోమవారం హిందూపురం వచ్చి విచారణకు విజయవాడకు రావాలని మారుతిరెడ్డి సతీమణికి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నోటీసుల ఆదేశాల ప్రకారం మంగళవారం మధ్యాహ్నం మారుతిరెడ్డి సిబిఐ కార్యాలయానికి వెళ్లాడు. సిబిఐ అధికారులు మారుతిరెడ్డిని అక్కడి నుండి వైద్యపరీక్షలకు తీసుకెళ్లారు. వైద్యపరీక్షల అనంతరం కొద్దిసేపు కార్యాలయంలో విచారణ జరిపి తదుపరి సాయంత్రం మారుతిరెడ్డిని సిబిఐ కోర్టుకు హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించారు. దీంతో మారుతిరెడ్డిని విజయవాడ సిటీ సెంట్రల్‌జైలుకు తరలించారు. ఇదిలా వుండగా మారుతిరెడ్డి హిందూపురం మున్సిపల్‌చైర్మన్ రేస్‌లో ముందున్న వ్యక్తి. మారుతిరెడ్డికి చైర్మన్ పదవి ఖాయమైనప్పటికి ఆ స్థానాన్ని బిసిలకు కేటాయించాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించడంతో మారుతిరెడ్డికి మున్సిపల్‌చైర్మన్ పదవి చేజారింది.

# అభ్యర్థులకు జెసి ఆధ్వర్యంలో డెమో

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

జోన్-4 పరిధిలోని ఏపి మోడల్ స్కూల్స్‌లో టీజిటి ఉద్యోగాలకు సంబంధించి కాంట్రాక్టు పద్ధతిలో తాత్కాలిక నియామకాలకు గాను 62 మంది అభ్యర్థులకుగాను 49 మంది అభ్యర్థులు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేయడమైందని, 46 మంది అభ్యర్థులకు మంగళవారం జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో డెమో నిర్వహిం చారు. సబ్జెక్టుల వారీగా తెలుగు 24 మంది, ఇంగ్లీష్ 13 మంది, హిందీ 02, లెక్కలు 02, సైన్స్ 04, సోషల్ 01 మంది హాజరై డెమోలో పాల్గొన్నారు.

డెమోను పరిశీలిస్తున్న జెసి కేతన్‌గార్గ్

02ATP27.qxd:02ATP27.qxd 14/09/22 10:24 PM Page 1



## రోగులపట్ల గౌరవ మర్యాదలతో నడుచుకోండి

**-పారిశుద్ధ కార్మికులకు శుభ్రపరిచే పరికరాలు అందించండి**

**-ఉరవకొండ సీహెచ్‌సీ తనిఖీలో డీసీహెచ్‌ఎస్ డాక్టర్ యం.క్రిష్ణవేణి**

ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేస్తున్న డీసీహెచ్‌ఎస్ డాక్టర్ యం.క్రిష్ణవేణి

**ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులపట్ల ప్రతిఒక్కరూ గౌరవ మర్యాదలతో నడుచుకోవాలని డ్రస్ కోడ్ పాటించాలని జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్స్ సర్వీసెస్ (డీసీహెచ్‌ఎస్) డాక్టర్ యం.క్రిష్ణవేణి సూచించారు. మంగళవారం ఆమె ఉరవకొండ పట్టణంలోని 50పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత స్కానింగ్ గదిను తనిఖీ చేసి ఓపీ, ఐపీ రిజిస్టర్లు, హాజరు పట్టికను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, ఉన్న వసతులను వినియోగించుకొని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు తమకు వ్యర్థాలు, కవర్లు, జీవసంబంధమైన పదార్థాల ను పారవేసేందుకు అవసరమైన పరికరాలను అందించడంలేదని డీసీహెచ్ ఎస్ దృష్టికి తీసుకుళ్లారు. దీంతో స్పందించిన డీసీహెచ్‌ఎస్ వారికి ఫినాయిల్, మాప్స్, చీపురు కర్రలు, బ్రష్లు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్యులతో పలు విషయాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శైలజ, డాక్టర్ గంగాధర్, డాక్టర్ ఎర్రిస్వామిరెడ్డి, హెచ్‌డీఎస్ కమిటీ సభ్యులు మిడతల చంద్రమౌళి సిబ్బంది ఉన్నారు.

వైద్యులు, సిబ్బందికి సూచనలిస్తున్న డీసీహెచ్‌ఎస్

## డ్రైవర్స్, లక్ష్మినరసింహ కాలనీల్లో రోడ్లపైనే మురుగు..!

**-డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలకు తప్పని ఇబ్బందులు**

**-అసంపూర్తిగా సీసీ రోడ్డు వేయడంతో మురికి కూపంగా ఓ వీధి**

డ్రైవర్స్ కాలనీ నుండి లక్ష్మినరసింహ కాలనీలోకి వెళ్లే ప్రధాన రోడ్డుపై మురికినీరు నిల్చున్న దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక కణేకల్లు బైపాస్ రోడ్డుకు పక్కనగల డ్రైవర్స్, శ్రీ లక్ష్మినరసింహ కాలనీల్లో రోడ్లపైనే మురికినీరు దర్శనమిస్తోంది. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. సాధారణంగా ఎక్కడైనా కాలనీల్లో కొత్తగా సీసీ రోడ్లు వేయాలంటే తప్పనిసరిగా ఇరువైపులా డ్రైనేజీలు నిర్మించాల్సి ఉండగా ఇక్కడ మాత్రం దాదాపు 90 లక్షల రూపాయల వ్యయంతో డ్రైనేజీలు లేకుండానే సీసీ రోడ్డు నిర్మించడంతో మురుగు వెళ్లే మార్గంలేక రోడ్లపైనే నిలిచిపోతోంది. ఒక వీధిలో సీసీ రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడంతో ఒకవైపు ఎత్తు పెరిగి మరోవైపు మురుగు నీటికి తోడు వర్షపునీరు కూడా చేరవడంతో సదరు వీధిలోని ప్రజలు ఇళ్లలోంచి బయటకు అడుగు పెట్టలేని పరిస్థితులు నెలకొన్నాయి. తమ వీధిలో దాదాపు 3 నెలల కాలంగా ఈ పరిస్థితి ఉండగా పట్టించుకునేవారే లేకుండా పోయారని ప్రజలు వాపోతున్నారు. రోడ్డు మధ్యలో మురికినీటి కుంట కారణంగా దోమల వ్యాప్తి అధికమై రోగాల బారిన పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్లకు అనుబంధంగా డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని ఆయా కాలనీల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కాలనీ నడిబొడ్డులో ఇళ్లల్లోంచి బయటకు రాకుండా నిల్చున్న మురుగు దృశ్యం

## రెండో రోజు కొనసాగిన ఎన్ఎంయుఎ నిరసన

**-తొలగించిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్**

డిపోవద్ద నిరసన తెలుపుతున్న ఎన్ఎంయుఎ నాయకులు, కార్మికులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** ఎన్ఎంయుఎ నాయకులు, ఉద్యోగులపట్ల యాజమాన్యం కక్ష సాధింపు చర్యలు ఆపాలన్న ప్రధాన డిమాండ్‌తో ఎన్ఎంయుఎ చేపట్టిన నిరసన కార్యక్రమం మంగళవారం రెండవ రోజు ఉరవకొండ ఆర్టీసీ డిపో ముందు కొనసాగింది. తెల్లవారుజామున ఎన్ఎంయుఎ నాయకులు, కార్మికులు డిపో ప్రధాన గేటు ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ డిపో కార్యదర్శి ఎ.వెంకటేష్ మాట్లాడుతూ మైదుకూరు డిపో కార్యదర్శి అక్రమ సస్పెన్షన్‌ను రద్దు చేసి విధుల్లోకి తీసుకోవాలన్నారు. కేంద్ర కార్యాలయం సర్క్యులర్ మేరకు అన్ని గ్యారేజీల్లో తగ్గించిన నామ్స్ ఇదివరకటి తరహాలో కొనసాగించాలన్నారు. అన్ని కార్యాలయాల్లో ఖాళీలను భర్తీ చేస్తూ కిలోమీటర్లు పూర్తి అయిన స్థానంలో కొత్త బస్సులను తెప్పించాలని, సిబ్బంది రిక్వెస్ట్ ట్రాన్స్‌ఫర్లకు అవకాశం కల్పించాలన్నారు. పెండింగ్‌లోవున్న గ్రేడ్-1 ప్రమోషన్లు ఇప్పించి రద్దు చేసిన సర్వీసులను పునరుద్ధరించాలని, ఈ కార్యక్రమంలో డిపో వర్కింగ్ ప్రసిడెంట్ పి.రవిశంకర్, ప్రసిడెంట్ యం.ఎర్రిస్వామి, ట్రెజరర్ యం.నారాయణ స్వామి, నాయకులు సుధాకర్, ఓబులేసు, ఇస్మాయిల్, మధు, మురళి, ఎ.డి.సి.శ్రీరాములు, రామచంద్ర, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## గణనీయంగా పెరిగిన శ్రీ లక్ష్మినరసింహుని హుండీ ఆదాయం

**-తొలిరోజే రికార్డు స్థాయిలో రూ.20.78 లక్షలు ఆదాయం**

**ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసింహుని హుండీ ఆదాయం గణనీయంగా పెరిగింది. తొలిరోజు ఆలయంలోని రెండు శాశ్వత హుండీలను తెరిచి లెక్కించగా ఆలయానికి గతంలో ఎన్నడూ లేని విధంగా 20,78,635 రూపాయల ఆదాయం సమకూరింది. ఉదయం ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్‌ల ఆధ్వర్యంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ బి.అక్కిరెడ్డి పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది, గుంతకల్లు శ్రీ హనుమాన్ సేవా సమితిచే హుండీ లెక్కింపు సాయంత్రం వరకు కొనసాగింది. 14వ తేదీన బుధవారం రెండో రోజు కూడా మిగిలిన శాశ్వత హుండీలను లెక్కించనున్నారు. గత మే 27వ తేదీ నుండి ఇప్పటివరకు స్వామివారికి 109 రోజులకుగాను భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకలు లెక్కిస్తుండగా గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఆదాయం నమోదు కానుంది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు ఈడిగ బాబు, కె.సోమశేఖర్, కె.నీలప్ప, ఎక్స్ ఆఫిషియో సభ్యుడు బాలాజీచార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి హుండీ లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఆలయ ఈఓ కె.విజయ్‌కుమార్, ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ బి.అక్కిరెడ్డి

## హత్యకు గురైన సునీల్ కుటుంబానికి నిత్యవసరాల పంపిణీ

**-హాజరైన జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అన్నాదొరై**

హతుడు సునీల్ కుటుంబానికి నిత్యవసరాలు అందిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** ఈనెల 4వ తేదీన మరో వ్యాపారి వన్నూరుస్వామి చేతిలో దారుణ హత్యకు గురై పట్టణానికి చెందిన మటన్ వ్యాపారి ఎరికల సునీల్ కుటుంభానికి అధికారులు మంగళవారం నిత్యవసరాలు పంపిణీ చేశారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అన్నాదొరై జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మోలక బాలరామాంజినేయులు, సవిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ రమేష్‌బాబులతో కలిసి మృతుని ఇంటికి వెళ్లి వారికి తొలి విడతగా 25కేజీల బియ్యం, కిలో చొప్పున కందిపప్పు, చక్కెరను అందించి అధైర్యపడవద్దని అన్నివిధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మరో రెండు నెలలపాటు నిత్యవసర వస్తువులు అందించడంతోపాటు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం, మృతుని భార్యకు ఉద్యోగం వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వీఆర్ఓ పెన్నోబిలేసు తదితరులు ఉన్నారు.

## ఇవి తాగునీరా లేక మురికి నీరా..?!

**- షేక్షానుపల్లి పంచాయతీలో కుళాయిలకు మురికినీరు సరఫరా**

**- తప్పనిసరి పరిస్థితుల్లో తాగుతూ రోగాల బారిన ప్రజలు**

షేక్షానుపల్లిలో కుళాయిలకు సరఫరా అయిన మురికి నీరు దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోని షేక్షానుపల్లి పంచాయతీలో కుళాయిలకు మురికి నీరు సరఫరా అవుతోంది. ఈ పంచాయతీలోని షేక్షానుపల్లి, షేక్షానుపల్లి తండా, రాచెర్ల, రాచెర్ల తండా, కోనాపురం, పెన్నహోబిళంలకు పీఏబీఆర్ తాగునీటి పథకం ద్వారా నీరు సరఫరా అవుతుండగా ఇటీవల రంగుమారి దుర్వాసన వస్తున్న మురికినీటిని సరఫరా చేస్తుండటంతో ప్రజలు గత్యంతరంలేని పరిస్థితుల్లో ఆ నీటినే సేవించి రోగాల బారిన పడాల్సి వస్తోంది. కోట్ల రూపాయలు వ్యయం చేసి నడుపుతున్న స్కీమ్ నుండి వస్తున్న నీరు ఇంత మురికిగా రంగుమారి ఎందుకుంటోందో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి. స్కీమ్ నుండి పంపింగ్ చేసుకుంటున్న నీరు ఎక్కడో కలుషితమవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రక్షిత మంచినీరు తమకు సరఫరా చేయడానికి ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## పారా లీగల్ వాలంటీర్లుగా పనిచేయడానికి దరఖాస్తుల ఆహ్వానం

**-న్యాయసేవాధికారి సంస్థ ఛైర్మెన్, జూనియర్ సివిల్ జడ్జీ కె.వి.రామకృష్ణయ్య**

**ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మండలంలో పారా లీగల్ వాలంటీర్లుగా పనిచేయడానికి ఆసక్తివున్న వారు దరఖాస్తు చేసుకోవాలని మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మెన్, జూనియర్ సివిల్ జడ్జీ కె.వి.రామకృష్ణయ్య మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఉపాధ్యాయులు, విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు సీనియర్ సిటిజన్లు, అంగన్‌వాడీ సహాయకులు, విద్యార్థులు, న్యాయ విద్యార్థులు, ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు, స్వచ్ఛంధ సంస్థలు, మైత్రి సంఘాలు, విద్యావంతులైన ఖైదీలు అర్హులన్నారు. అర్హత, ఆసక్తిగలవారు ఈనెల 20వ తేదీ లోగా తమ దరఖాస్తులను మండల న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణం, ఉరవకొండ అనే చిరునామాకు పంపాలన్నారు. నియమింపబడిన పారా లీగల్ వాలంటీర్లకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిర్ణయించిన ప్రకారం గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుందని జడ్జి ఆ ప్రకటనలో తెలియజేశారు.

## నేడు రైతు బిడ్డల కోసం 'విద్యార్థి మేలుకో' అవగాహన కార్యక్రమం

**-జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్**

**ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలల్లో బుధవారం మధ్యాన్నం 2.30 గంటలకు జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతు బిడ్డల కోసం విద్యార్థి మేలుకో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ అవగాహన కార్యక్రమానికి విశిష్ట అతిథిగా అడిషనల్ జిల్లా ఎస్పీ హనుమంతు, ముఖ్య గౌరవ అతిథిగా ప్రకృతి, సమాజ చైతన్య గాయకుడు లెనిన్ హాజరవుతారని వివరించారు. రైతు బిడ్డలు అవగాహన కార్యక్రమంలో పాల్గొని అనుభజ్ఞులు చెప్పే విషయాలను తెలుసుకోవాలని కోరారు.

## భూరక్ష పథకం అమలుకై సర్వేయర్లకు శిక్షణ

సర్వేలకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు - భూరక్ష పథకం అమలుకై మంగళవారం స్థానిక మున్సిపల్ పట్టణ ప్రణాళిక అధికారి అబ్దుల్‌సత్తార్ ఆధ్వర్యంలో సర్వేయర్లకు శిక్షణా తరగతలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గుత్తి, గుంతకల్లు, రాయదుర్గం మున్సిపాలిటీల పరిధిలోని వార్డు సచివాలయం సర్వేయర్లకు శిక్షణ కొనసాగనుంది. ఈ సందర ్భంగా స్థానిక రెవెన్యూ కార్యాలయ ం ప్రాంగణంలో సిఒఆర్ఎస్ రోవర్ మిషన్ ద్వారా రీ సర్వే ఎలా చేయాలన్న అంశంపై ప్రదర్శనాత్మకంగా చూపారు. తొలుత డ్రోన్ ద్వారా సర్వే నిర్వహించి తదుపరి ఒఆర్ షీట్లు వచ్చిన పిమ్మట గ్రౌండ్ సర్వే నిర్వహిస్తామని శిక్షకులు పల్గుణ, మురళి తెలిపారు. కార ్యక్రమాన్ని గుంతకల్లు కమీషనర్ బండి శేషన్న పర్యవేక్షించారు. ఈ శిక్షణా కార్యక్రమాలు 5 రోజుల పాటు కొనసాగుతాయని టిపిఎస్ఒ తెలిపారు. ఈ కార్య క్రమంలో టిపిబిఒ తమీమ్, మురళీమోహన్, ఆయా మున్సిపాలిటీల వార్డు సచివాలయాల సర్వేయర్లు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ తాత్కాలికంగా నిలిపివేత

**-మళ్లీ షెడ్యూల్ ప్రకటిస్తామన్న ఎస్ఆర్‌పీ పి.రవి**

**ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** మండలంలో ప్రారంభించిన 15, 16వ విడతల సామాజిక తనిఖీను తాత్కాలికంగా నిలిపివేసినట్లు సామాజిక తనిఖీ స్టేట్ రిసోర్స్ పర్సన్ పి.రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 3వ తేదీన సామాజిక తనిఖీలో చేరడం జరిగిందని 10వ తేదీ నుండి క్షేత్రస్థాయికు వెళ్లడం జరిగిందన్నారు. అయితే కమీషనర్ ఆదేశాల మేరకు పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర పనులు ప్రొగ్రెస్‌లో ఉన్నందుకు డీసీసీ వర్క్ స్టేటస్‌ను తనిఖీ చేసిన తరువాతే సామాజిక తనిఖీ కొనసాగిస్తామన్నారు. త్వరలోనే సవరించిన సామాజిక తనిఖీ గ్రామసభల షెడ్యూల్‌ను వెల్లడిస్తామని ఆయన వివరించారు.

## వ్యవసాయ విత్తనోత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన ఫోరం సభ్యులు

వరినాట్లను పరిశీలిస్తున్న ఫోరం సభ్యులు

**కణేకల్లు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** కణేకల్లులోని స్థానిక వ్యవసాయ విత్తనోత్పత్తి కేంద్రంలోగల ఎన్ఎన్ఎంఎఫ్, పిడిడి ఫోరంలను మంగళవారం ఆ శాఖ అధికారులైన యం.మద్దిలేటి, యం.రవి, ఓబుళపతి అనంతపురం సందర్శించారు. ఫారంలో జరుగుతున్న ట్రాక్టరుతో దున్నడం, వరి నాట్లు వేయడం తదితర పనులు సమీక్షించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది.

## ఇళ్ళ పట్టాలు ఇవ్వండి

ఇళ్ళ పట్టాల కోసం తహశిల్దారుకు వినతి అర్జీ

**డి.హిరేహాళ్ సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** మండలంలోని మదేనహళ్ళి గ్రామంలో అర్హులైన ఇళ్ళులేని వారు చాలా మంది ఉన్నారని గ్రామ సమీపంలో ప్రభుత్వ స్థలం ఉందని ఆ గ్రామ ప్రజలు తహశిల్దారు బనవకుమార్‌కు దరఖాస్తు ఇచ్చారు. మంగళవారం డి.హిరేహాళ్ రెవెన్యూ కార్యాలయంలో గ్రామానికి చెందిన వైకాపా నాయకులు బొమ్మయ్య, గంగప్ప తదితరులు ఈ అర్జీ ఇచ్చారు. ఆర్డీటీ సంస్థ పక్కా ఇళ్ళు మంజూరు చేయనుందని దీంతో గ్రామ సమీపంలోని మట్టిదిబ్బ గుట్టపక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో అర్హులకు స్థలాలు కేటాయించి వాటికి పట్టాలు మంజూరు చేయాలని వారు వినతి పత్రం ఇస్తూ కోరారు.

## నేడే యన్.యస్,యస్ ప్రత్యేక శిభిరం

**-సేవే శ్వాశ్వతం..ముందుకు వెళ్ళుతున్న యన్.యస్.యస్ విదార్థులు**

**కుందుర్పి,సెప్టెంబర్,13 ప్రభాతవార్త :** మండలకేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యారు ్థలు జాతీయ సేవాపథకము అధ్వర్యంలో ప్రత్యేక శిభిరాన్ని దత్తగ్రామం బసాపురంలో 7రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ క్రిష్ణమూర్తి,యన్.యస్,యస్‌పిఓ యస్ శివయ్య ప్రకటనలో పేర్కొన్నారు ఈసందర్భంగాఎస్ఎస్ఎస్.పిఓ యస్ శివయ్య మాట్లాడుతూ మూడనమ్మకాలు,బాల్యవివాహాలు కాలాణగుణంగా వచ్చు వ్యాదులపై అవగాహన కల్పిస్తూ, అధిక వర్షాలవల్ల పాడైపోయిన రోడ్లలకు మట్టి వేయడం చెట్లు నాటే కార్యక్రమం గ్రామంలో స్వచ్ఛభారత్ పనులు చేపట్టుతామని పేర్కొన్నారు.

## గిరిజన గురుకుల హాస్టల్‌ను తనిఖీ చేసిన మెడికల్ ఆఫీసర్

విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న మెడికల్ ఆఫీసర్

**గోరంట్ల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** పట్టణంలోని 1వవార్డు పరిధిలో గల ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్‌ఫేర్ గిరిజన బాలికల రెసిడెన్షియల్ హాస్టల్‌ను కొండాపురం మెడికల్ ఆఫీసర్ దీప్తి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి, అక్కడ నెలకొన్న సదుపాయాలు వంటి విషయాలపై ఆరా తీశారు. అనంతరం విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు. ఆమెతో పాటు ఎంపిహెచ్ఇఒ వెంకటేశ్వరరావు, పిహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్ ప్రభాకర్‌రెడ్డి, ఎఎన్ఎం సంజీవమ్మ, అనిత, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ విజయకుమార్, హాస్టల్ ఎఎన్ఎం విజయలక్ష్మి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## మందు విక్రయబాకీలు..మద్యానం పూట మనిషి ప్రాణం తీసిందా ?

**-వానవోలులో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న బోయ గంగాధర్**

ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న గంగాధర్

**గోరంట్ల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** కుటుంబ జీవనం అస్తవ్యస్తమై దినసంపాదన సరిపడక మద్యం వ్యాపారంలో కలగచేసుకుని జరిగిన వ్యాపారంలో కొంత అప్పులు పోవడం ఆ వ్యాపారికి పెట్టుబడి పెట్టిన వ్యక్తి వద్ద వత్తిడి రావడం వంటి కారణాలతో మంగళవారం మధ్యాహ్నం తన నివాసంలోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లుగా వుంది. మండలంలోని వానవోలు గ్రామానికి చెందిన బోయ గంగాధర్ (40) మంగళవారం మధ్యాహ్నం తన నివాసంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య గౌరమ్మతో పాటు 10వ తరగతి చదివే కుమారుడు సాయికుమార్, 5వ తరగతి చదివే సాయిమోక్షిత్‌లు వున్నారు. మృతుని భార్య దినచర్యల్లో భాగంగా మంగళవారం సైతం కూలి పనులకు వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చి తలుపు తట్టడంతో ఎంత సేపటికి వాకిలి తెరుచుకోకపోవడంతో కిటికీ తెరిచి చూడగా తన భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగు చూడడంతో విషయం బయటపడింది. అయితే మృతుడు గంగాధర్ కొంతకాలంగా అదే గ్రామంలో మరో వ్యక్తి సహకారంతో రహస్యంగా మద్యం విక్రయాల్లో వుండేవాడని అయితే ఇటీవల కొంతకాలంగా ఆ విక్రయాల్లో పలువురికి అప్పులు ఇవ్వడం, అవి తిరిగి వసూలుచేసుకోవడంలో విఫలం కావడంతో ఆ వ్యాపారానికి పెట్టుబడి పెట్టిన మరో వ్యక్తి మృతునిపై ఇచ్చిన అప్పులకు నీవే బాధ్యత అని డబ్బు చెల్లించాలని మంగళవారం గ్రామ సమీపంలోని పొలాల్లో చిన్నపాటి వాగ్వివాదం చోటు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో మనస్థాపానికి గురైన గంగాధర్ దిక్కుతోచక తన ఇంటిలో ఎవరూలేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. అయితే ఈ సంఘటనపై మృతుడు గంగాధర్ తాగుడుకు బానిసై అప్పులు అధికంగా చేసి అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు. మృతుని భార్య అక్కమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అయితే బోయ గంగాధర్ మృతికి సంబంధించిన వాస్తవవిషయాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి వుంది.

## 32 పాకెట్ల కర్ణాటక మద్యం స్వాధీనం

మద్యం స్వాధీనం చేసుకున్న పోలీసులు

**కనగానపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముత్తువకుంట్ల గ్రామానికి చెందిన బాలసుబ్రహ్మణ్యం అనే వ్యక్తి మంగళవారం కర్ణాటక మద్యం గ్రామంలోనే అమ్ముతుండగా ఎస్సై ఆంజినేయులు సిబ్బందితో వెళ్లి మద్యం స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్ అశోక్‌కుమార్, అరీఫ్ అలీలు ఉన్నారు.

## హోటళ్లను తనిఖీ చేసిన పోలీసులు

హోటళ్లను ఎస్ఐ తనిఖీ చేస్తున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** పట్టణంలోని పలు హోటళ్లు, డాబాలను మంగళవారం జిల్లా ఎస్పి డాక్టర్ పక్కీరప్ప ఆదేశాల మేరకు పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాసులు హోటళ్లను తనిఖీ చేశారు. అనుమతి లేని మద్యాన్ని నిల్వ వుంచినా, మద్యపానాన్ని అనుమతించినా చట్టపరంగా చర్యలు తప్పవని ఆయా హోటళ్ల యజమానులను హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు దాదాపు 8 హోటళ్లను తనిఖీ చేసి ప్రభుత్వ నిబంధనల గురించి యజమానులు సూచించారు. హోటళ్లలో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రమేష్‌నాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆ 14 యాప్‌లు రద్దు అయ్యే వరకు..ప్రభుత్వంపై మా ఉద్యమం ఆగదు

**-ఎపిటిఎఫ్ పిలుపు**

సమావేశంలో మాట్లాడుతున్న ఎపిటిఎఫ్ నాయకులు

**గోరంట్ల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల హాజరుతో పాటు వారికి సంబంధించిన వివిధ రకాల యాప్‌లను ప్రభుత్వం రద్దు చేసుకునే విధంగా నిర్ణయం తీసుకునే వరకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపిటిఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామంటూ ఆ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గోరంట్ల మండల ఎపిటిఎఫ్ ఆశాఖ ఆధ్వర్యంలో పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాలలో మండల అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన మండల స్థాయి సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా పశ్చిమరాయలసీమ అభ్యర్థి, ఎపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 14 యాప్‌లతో ఉపాధ్యాయులు సతమతమవుతూ ఆందోళనకు గురవుతున్నారని దీనివల్ల విద్యాబోధనకు ఆటంకం కలుగుతోందని అసహనాన్ని వ్యక్తం చేశారు. వివిధ రకాల యాప్‌లను ప్రభుత ్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సిపిఎస్, జిపిఎస్ విధానాన్ని గాని అంగీకరించేదిలేదని ఒపిఎస్ మాత్రమే అమలు పర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార ్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి త్రిమూర్తి, జిల్లా కార్యదర్శి వెంకటనారాయణరెడ్డి, పక్కీర్‌నాయక్, సీనియర్ నాయకులు రామచంద్రప్ప, సుధాకర్, సూర్యనారాయణరెడ్డి, నంజప్ప, ఆదినారాయణ, రవీంద్రారెడ్డి, లక్ష్మీనరసింహులు, వెంకటేష్, హెచ్ఎంలు ఫణికుమార్, జనార్ధన్‌రెడ్డి, ప్రసాద్, గోపాల్, శిరీష, తదితరులు పాల్

03ATP13.qxd:03ATP13.qxd 14/09/22 11:04 PM Page 1



# బిజెపితో దేశ సమగ్రతకు ముప్పు

## - అధికారమే పరమావధిగా నీచ రాజకీయాలు - సామాన్యులపై మోయలేని భారాలు

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసులు - రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ప్రజా చైతన్య కార్యక్రమాలు

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

అధికార దాహంతో ప్రజల మధ్య కులం, మతం చిచ్చు రేపుతున్న బిజెపి పాలన దేశసమగ్రతకే తీవ్ర ముప్పుఅని, ప్రతి ఒక్కరూ ఇలాంటి పాలనను తిప్పి కొట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన అనంతపురం జిల్లాలో పర్యటించారు. ముందుగా జిల్లా అతిపెద్దదైన శింగనమల చెరువును పరిశీలించి, అక్కడి రైతులతో మాటాడారు. అనంతరం అనంతపురంలో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో మోదీ ప్రభుత్వ విధానాలు,ప్రజలపై భారాలు, ఉద్యోగ ఉపాధి సమస్యలు అన్న అంశంపై ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. భారత స్వాతంత్ర్యంలో బిజెపి వహించిన పాత్ర మొదలు మోది పరిపాలన చేపట్టిన నాటి నుంచి దేశ: ఎదుర్కొంటున్న సమస్యలను ఈ ఎగ్జిబిషన్‌లో తెలియజేస్తూ ఫోటోలను ప్రదర్శించారు. అనంతరం శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజా సంక్షోభం నెలకొందన్నారు. కార్పోరేట్‌సంస్థలకు దేశ సంపదను దోచిపెట్టడమే లక్ష్యంగా ప్రధాని మోదీ పనిచేస్తున్నారని ధ్వజమెత్తారు. అదానీ, అంబానీల రక్షణే దేశ రక్షణగా భావిస్తూ పరిపాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. అధికారమే పరమావధిగా పరిపాలన కొనసాగిస్తూ ప్రజల మధ్య చీలికలు,మత ఘర్షణలు సృష్టిస్తున్నారన్నారు. మాన వాభివృద్ధిలో భారతదేశం 132వ స్థానంలో నిలవడం బిజెపి నిర్లక్ష్య పాలనకు నిదర్శనమన్నారు. సీపీఎం ఆధ్వర్య ంలో ఈ నెల 14 నుంచి 27వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా వాడవాడలా పాదయాత్రలు, సదస్సులు, మహా సభలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. అందు లో భాగంగా 23వ తేది పుట్టపర్తిలో భారీ బహిరంగ సభ, 24న విజయవాడలో మహా ధర్నా, 27న విశాఖపట్నంలో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో సిపిఎం నగర 1వకమిటీ కార్యదర్శి వి.రామిరెడ్డి, నాయకులు వలి, ప్రకాష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సూర్యచం ద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న వి.శ్రీనివాసులు

### తిరుమల వెంకన్నను దర్శించుకున్న ఎంపి గోరంట్ల మాధవ్

అనంతపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ మంగళవారం తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆయన వెంట అనంతపురం శివశంకర్ మెడికల్ స్టోర్ అధినేత లక్ష్మయ్య శెట్టి తదితరులు ఉన్నారు.

తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని వస్తున్న ఎంపి గోరంట్లమాధవ్ తదితరులు

### మౌళిక సదుపాయల కల్పను కృషి చేయాలి

## - జెడ్పిసిఈఓ భాస్కర్‌రెడ్డి

రాప్తాడు, సెప్టెంబర్ 13 ( ప్రభాతవార్త)

గ్రామాల్లో ఇంటింటా సేకరించిన తడి, పొడి చెత్తను వేరు చేసేందుకు ఏర్పాటు తయారీ కేంద్రాన్ని మండల పరిధిలోని హంపాపురం గ్రామంలో ఏర్పాటు చేశారు. మంగళవారం జెడ్పిసిఈఓ భాస్కర్‌రెడ్డి జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్‌రెడ్డి చెత్త తయారి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహిం చి మాట్లాడారు. తడి, చెత్త పొడి చెత్త తయారీ కేంద్రం ద్వారా వేరు చేయడంతో వచ్చే ఎరువు రైతులకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. తడి, చెత్త, పొడి చెత్త వేరు చేయగా వచ్చే ఎరువును విక్రయించగా వచ్చే ఆదాయం పంచాయతీ గ్రామాల్లో మౌళిక సదుపాయాలకు ఉపయోగించాలని జెడ్పి సిఈఓ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఎరువు గురించి రైతులకు అవగాహన కల్పించి వినియోగించుకునేలా రైతులకు తెలియ జేయాలన్నారు. గ్రామంలో పొడి, తడి చెత్త ఏవిధంగా సేకరిస్తున్నారో వి ద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సీయం జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, పారిశు ద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శులను ఆయన ఆదేశించారు. ఈ కార్య క్ర మంలో వీవోఆర్డీ మాధవి, సౌజన్య, పంచాయతీ కార్యదర్శులు చరణ్, ఈశ్వరయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెత్త తయారి కేంద్రాన్ని తనిఖీ నిర్వహిస్తున్న జెడ్పిసిఈఓ

### ఇది రోడ్డే..వెళ్ళేదెలా..వచ్చేదెలా..!!

వడ్డిపల్లి నుండి మదిగుబ్బకు వెళ్లే రహదారి దుస్థితి

ఆత్మకూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని వడ్డిపల్లి నుండి మదిగుబ్బకు వెళ్ళె రహదారి దుస్థితి ఇది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఇలా మారిపోయింది.దీంతో రాక పోకలు సాగించేందుకు పరిస రాల గ్రామాలైన సనప, మదిగుబ్బ, తోపుదుర్తి, మండలకేంద్రమై న ఆత్మకూరుకు వెళ్లాలంటే ఈ మా ర్గం దగ్గర అవుతుంది. దీంతో ఈ మార్గంలో నిత్యం అనేక మంది రాకపోకలు సాగిస్తువుంటారు.ఈ దారిన పరిసరాల ప్రజలు రాకపోకలు సాగించాలంటేనే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వర్షాకాలం వచ్చిందంటే మదిగుబ్బ వాసులు కష్టాలు వర్ణనాతీతం.వర్షం వచ్చినప్పుడల్లా బురద రోడ్లుపై ప్రయాణం ఎల్లా సాగించాలని ఆందోళనలో ప్రజలున్నారు.ఏటా ఈ తిప్పలు పడాల్సిందేనా? మా బ్రతుకలు మారవా? అంటూ అధికారులు,ప్రజాప్రతినిధులకు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు.రోడ్లుపై వరద నీరు నిలిపోవతుండటంతో ప్రయాణం నరకంగా మారుతుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.ఇప్పటికైన నాయకులు, అధికారులు స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### కొడాలి నానిపై మండిపడ్డ తెదేపా నాయకులు

## చంద్రబాబును విమర్శించే స్థాయి నీకు లేదు

## తెదేపా మండల కన్వీనర్ శ్రీనివాసులు

సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

ఆత్మకూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రభుత్వం కేవలం ప్ర తిపక్షపార్టీ కుటుంబ సభ్యుల మ హిళలపై అనుచిత వాఖ్యలు చేసేం దుకే ఉందని తెదేపా మండల కన్వీ నర్ శ్రీనివాసు లు,నాయకులు దుయ్యబట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ఎమ్మే ల్యే కొడాలి నాని చేసిన వా ఖ్యలు సభ్యసమాజం తలదించుకొనే వి ధంగా ఉందని,ఒక్క బజారు రౌడి,వీధి గూండా అయినటువంటి నాని మాజీ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబును కుటుంబను విమర్శించే స్థాయి నీకు లేదని మండిపడ్డారు.టిడిపి కార్యకర్తలు తలుసుకుంటే గుడ్లు ఊడదీసి తాంటారని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ,రాష్ట్ర బిసి సెల్ కార్య దర్శి నాగేంద్ర, రాప్తాడు నియోజక బిసి సెల్ ఉపాధ్యక్షులు రాజా రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు బొమ్మయ్య,తెదేపా మండల నాయకులు రాందా సు, అక్కులప్ప,అద్దప్ప,బాల ఉజ్జినప్ప,సుధాకర్,పరుశరాం పాల్గొన్నారు.

### ఎండిఎం పోస్టులకు 675 దరఖాస్తులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

అనంతపురంజిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మధ్యాహ్నం భోజనం పథ కం విభాగంలో నాలుగు కాంట్రాక్టర్/ఔట్‌సోర్సింగ్ పోస్టులకు దరఖాస్తు స్వీక రణ గడువు మంగళవారంతో ముగిసిందని డిఇఓ కె.శామ్యూల్ తెలిపారు. టిఎంఎఫ్‌లో జిల్లా కోఆర్డినేటర్ పోస్టుకు 166, డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టు లకు 199, ఎండిఎం అనాలిస్టు పోస్టులకు 122, ఆపరేటర్ పోస్టుకు 188 మొత్తం 675 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ పోస్టులను నిబంధనల ప్రకారంగా భర్తీ చేయడం జరుగుతుందని ఎలాంటి సిఫార్సులు, ఒత్తిడిలకు తావు లేకుండా ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని డిఇఓ తెలిపారు.

### మరువకొమ్మ వద్ద బ్రిడ్జి నిర్మించండి

## - సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

శింగనమల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీరంగరాయల చెరువు మరువ వద్ద బ్రిడ్జిని నిర్మించి ప్రజల ఇబ్బందులు పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు పేర్కొన్నా రు. మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శింగనమల చెరువును పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దాదాపు నెల రోజుల నుంచి మరువ పారుతుండటంతో తాడిపత్రి రోడ్డు నుంచి శింగనమలకు రాకపోకలు ఆగిపోయాయని, ప్రజలు ప్రయాణించకుండా ముళ్ల కంచెలను పెట్టి పోలీసులు, రెవెన్యూ సిబ్బంది కాపలా ఉన్నారన్నారు. దీని వల్ల ప్రయా ణికులు, ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారని, భవిష్యత్తులో ఇబ్బంది లేకుండా శాశ్వత పరిష్కారంగా బ్రిడ్జి నిర్మిస్తే నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసిన వారు అవుతారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రాం భూపాల్, కార్యవర్గ సభ్యులు ఓ.నల్లప్ప, బాలరంగయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

శింగనమల చెరువును పరిశీలిస్తున్న సిపిఎం నేతలు

### మాజీ ఎంపిపి ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో 6వ రోజు కొనసాగుతున్న ఉచిత నీటి పంపిణీ

గార్లదిన్నె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

.గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో ఉచిత తాగు నీరు సేవను ఆరో రోజుకు కొనసాగుతున్న ఉచిత నీటి పంపిణీ కార్యక్రమాన్ని వైకాపా నాయకులు మాజీ ఎంపిపి తరిమెల ప్రదీప్‌రెడ్డి ఆధ్వర యలో ట్యాంకర్ల ద్వారా కల్లూరు ఎగువపల్లి ఇందిరమ్మ కాలనీ మారుతినగర్, పలు కాలనీలలో ట్రాక్టర్ల ద్వారా ఉచిత తాగునీటిని ఎక్కడా అంతరాయం లేకుండా ప్రతి ఒక్కరికీ తాగునీరు అందించాలని అటువంటి దృఢ సంకల్పంతో ట్యాంకర్లను ఏర్పాటు చేసి తాగునీరు కొరత లేకుండా ప్రతి ఒక్కరికీ ఇది కాలనీలో అందజేయాలని అటువంటి సంకల్పంతో ఈ ఉచిత నీటి కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే మాజీ ఎంపిపి ప్రదీప్ రెడ్డి ఆదేశాల మేరకు కల్లూరు గ్రామం రెండవ ఎంపిటిసి సభ్యురాలు దూదకుల షకీలా ట్రాక్టర్ల ఏర్పాటు చేసి పలు కాలనీలో ఆమె కూడా ఉచిత నీరు పలు గృహ నివాసులు ఇబ్బంది పడకుండా నీరే ప్రాణాధారం అనేటు వంటి ఆకాంక్షతో ఉచిత నీటిని అందించారు. ఎంపిటిసి సభ్యురాలు దూదేకుల షకీరా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటిని సరఫరా చేయిస్తున్న మాజీ ఎంపిపి ప్రదీప్‌రెడ్డి

### బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు ఉచిత నీటి సరఫరా

## - తెలుగు యువత జిల్లా కార్యదర్శి సామల మధు

గార్లదిన్నె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో గత 15 రోజుల నుంచి పెన్నా నదికి నీరు రావడంతో కల్లూరు గ్రామ పంచాయితీకి సంబంధించి నటువ ంటి త్రాగునీరు మోటార్ పంపులు నీటిలో మునిగిపోవడం ద్వారా త్రాగునీరు అంతరాయం ఏర్పడటంతో కల్లూరు గ్రామీణప్రాంత ప్రజలు తాగునీరు ఇబ్బంది పడ తున్నటువంటి విషయాన్ని తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ శింగనమల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు జిల్లా తెలుగు యువత కార్య దర్శి సామల మధు ట్యాంకుల ద్వారా ఉచిత నీరు పలు కాలనీలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలకు పలు కాలనీలో త్రాగునీటికి ఇబ్బందులు పడకుండా ఉచితంగా నీరు అందజేయడం జరుగుతుందని ఎవరైనా తమకు కావాల్సి ఉంటే ఫోన్ ద్వారా సమాచారం తెలియ జేస్తే అలాంటి వారికి ఆ కాలని మొత్తం ట్యాంకు ద్వారా నీరు అందజేయడం జరుగుతుందని వారు తెలియజేశారు.

నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

### నిర్లక్ష్యం లేకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించండి

## - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

.తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం లేకుండా అప్రత మ్తంగా విధులు నిర్వర్తించాలని నగర మేయర్ మహ్మద్ వసీం సిబ్బందికి సూచిం చారు. నగరసమీపంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును మంగళవారం నగర మేయర్ మహ్మద్ వసీం నగర కమిషనర్ భాగ్య లక్ష్మితో కలిసి పరిశీలించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల తాగునీరు రంగుమారి వస్తున్నట్లుప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యం లోసమ్మర్ స్టోరేజ్ ట్యాంకును స్వయంగా మేయర్ వసీం పరిశీలించారు. ఈ సందర్భంగా సమ్మర్ స్టోరేజ్‌ట్యాంకు వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మేయర్ వసీం మాట్లాడుతూ.. నీటి సరఫరా చేసే ప్రతిసారి పూర్తిస్థాయిలో నీటి పరీక్షలు చేసిన తర్వాతనే సరఫరా చేయానలి సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు బాలాంజినేయులు, కమల్‌భూషణ్, వైసీపీ సీనియర్ నాయకులు కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పరిశీలిస్తునన మేయర్, కమిషనర్

### రెడ్డి జెఎసి రాష్ట్ర కమిటీలో జిల్లా నేతలు

శింగనమల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

రెడ్డి జేఏసి రాష్ట్ర కమిటీలో జిల్లా నేతలకు స్థానం దక్కింది. దుబ్బాకిషోర్‌రెడ్డి జేఏసి రాష్ట్ర కార్యదర్శిగా, రెడ్డి రాష్ట్ర కార్యదర్శిగా రొద్దం సురేష్‌రెడ్డిలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో రెడ్డి జెఎసి రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించిన వ్యవస్థాపకులు సత్యనారాయణరెడ్డి, జాతీయ అధ్యక్షులు మారం బాల బ్రహ్మానందరెడ్డి, ద్వారా రామకృష్ణారెడ్డి, వీరారెడ్డి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రధాన కార్యదర్శి శేషారెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# మూడు రాజధానుల బిల్లును వెంటనే ప్రవేశ పెట్టాలి

## - రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు వెల్లడి

అనంతపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

ఉపాధ్యాయ భవనంలో అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కె.వి. రమణ అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిం చారు. సమావేశంలో పలువురు నేతలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, నిపుణులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం జరగబోయే శాసనసభ సమావేశంలో మూడురాజధానుల బిల్లును ప్రవేవ పెట్టాలని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. అమరావతి రైతుల పేరుతోసాగుతున్న పాదయాత్ర చంద్రబాబు డైరెక్షన్‌లోనే జరుగుతోందని దీనికి బిజెపి, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, జనసేన పార్టీలు బలపరచడం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకోవడంతోపాటు ఈ చర్య ఆత్మహత్య సదృష్యముగానే భావించవలసి వస్తుందని మేధావులు ఉద్ఘాటించారు. అభివృద్ధి వికేంద్రీకరణ ప్రజాస్వామ్య హక్కు అని, అమరావతి పోరాటం కేవలం 19 గ్రామాలకు పరిమితమైన దేనని, నవ్యాంధ్రప్రదేశ్‌లోగల లక్ష గ్రామాలను 19 గ్రామాలు ఆదేశించడం ఏరకం ప్రజాస్వామ్య మని ప్రశ్నించారు. ఈ కుట్రలను వెనుక బడిన ప్రాం తాలైన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజలు ఏ మాత్రం ఉపేక్షిం చకూడదని ఈ నకిలీ పోరాటానికి మద్దతు ఇస్తున్న రాజకీయ పార్టీల ను వాటి నాయకు లను ఈ ప్రాంత వాసులు బహిష్కరించాలని కోరారు. ఇదే సం దర్భంలో జగన్‌ప్రభుత్వం చేప్పినట్లుగా మూడు రాజధానుల బిల్లును సమగ్రం గా ప్రవేశ పెట్టి ఆమోదించకపోతే వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం కూడా అమరావతి రాజధా నికి మాత్రమే మద్దతిచ్చినట్లుగా భావించాలవలసి వస్తుందని అదే జరిగితే ఈ ప్రభుత్వం కూడా వెనుకబడిన ప్రాంత ప్రజలు నమ్మరని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమన్న (న్యాయవాది, అనంతపురం), ఎపి స్టేట్ 4వ తరగతి ఎంప్లాయీస్ సంఘం నాయకులు హెచ్. రామాంజినప్ప, బహుజన రాష్ట్ర నాయకులు పోతులయ్య, ఎపి హైకో ర్టు అడ్వకేట్ భాగ్యలక్ష్మి, మైనార్టీ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇమాం బాషా, సమాచార హక్కు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాసరెడ్డి, ఆర్‌పిఎస్ఎస్ రాష్ట్ర నాయ కులు చాకలి శ్రీ రాములు, నాగప్ప, భూమి పుత్ర ధినపత్రిక సిఇఓ శ్రీహరి, సీనియర్ జర్నలిస్టు రాజు, విశాలాంధ్ర మాజీ మేనేజర్ ఈశ్వర్‌రెడ్డి, రిటైర్డ్ ఏఓ కలెక్టర్ ఆఫీసు గోవిందరాజులు, ఎంపిడిఓ నాగరాజు, ఎపి మెడికల్ అండ్ హెల్త్ అసోషియేషన్ స్టేట్ ప్రెసిడెం ట్ కోదండరామిరెడ్డి, రాయలసీమ వియోచన సమితి నాయకులు రాజ, వేమ న అధ్యయన కేం ద్రం అధ్యక్షులు, రచయిత అప్పిరెడ్డి హరినా థరెడ్డి, రిటైర్డ్ టీచర్ కెఎండి జక్రయాబేగ్, ప్రైవేట్ స్కూల్స్ అసోషియేషన్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, రజకసంఘం చైర్మన్ మీసాల రంగన్న, బెస్త సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్య క్షులు అశ్వర్థనారాయణ, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు బ్రహ్మయ్య, దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నూర్ మహ్మద్, వినియోగదారుల ఫోరం అధ్యక్షులు నబిరసూల్, యువజన సంఘం నాయకులు కె.శ్రీని వాసు లు, ఉర్దు అకాడమి చైర్మన్ నదీమ్ అహ్మద్, దళిత సంఘం నాయకులు రాజగోపాల్, సచివాలయ కార్యదర్శిలు అసోషియేషన్ మురళీ, అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి నాయకులు టి.మహమ్మద్ అలీ, సోషియల్ ఫర్ సోషియల్ జస్టిస్ సహ కార్యదర్శి ఎం.కిష్టప్ప, మాజీ జడ్పి ఫ్లోర్ లీడర్ వెన్నపూస రవీంద్రారెడ్డి, రైతు సంఘం ఆదినారాయణచౌదరి, రైతు సంఘం నాయకులు లక్ష్మినారాయణరెడ్డితోపాటు అభివృద్ధి వికేంద్రీకరణ కార్యదర్శి సి.హనుమన్న, రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కెవి.రమణ,

# సంక్షేమం వివరిస్తూ.. సమస్యలు ఆలకిస్తూ..

## - రాంపురం పంచాయితీలో గడపగడపకు మన ప్రభుత్వం

పెనుకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

ఓవైపు సంక్షేమ పథకాలు వివరిస్తూ.. మరోవైపు సమస్యలను ఆలకిస్తూ ఎనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగించారు. మంగళవారం మండల పరిధిలోని రాంపురం పంచాయితీలో కొండంపల్లిలో వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిదులు, అధికారులతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, వాటి వల్ల ప్రతి ఇంటికీ కలిగిన లబ్దిని వివరిస్తూ ప్రత్యేక బ్రౌచర్లను లబ్దిదారులకు అందజేశ్శారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను నేరుగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు డ్రైనేజీ, రోడ్లు వేయించాలంటూ ఎమ్మెల్యేను కోరారు. దీంతో ఆయాపనులను పరిష్కరిస్తాని హామీ ఇచ్చారు. ప్రతి సచివాల య పరిధిలో అభివృద్ధి పనుల కోసం రూ.20 లక్షలు మంజూ రయ్యాయని, ఆ నిధులతో పనులు చేపట్టాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. పేదలు నివశించే ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్నామన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. ప్రభుత్వానికీ, ప్రజలకు మధ్య వారదిలా వాలెంటీర్లుపని చేయాలన్నారు. తమ పరిధిలోని ప్రతి ఇంటికీ సంబంధించిన సమాచారం సచివాల యాల్లో ఉండాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి ఎలాం టి ఫిర్యాదులు లేకుండా చూడాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీరాములు, ఎంపిపి గీతా రామ్మోహన్‌రెడ్డి, మం డల పార్టీ కన్వీనర్ నాగులూరు బాబు, పెనుకొండ పట్టణ కన్వీనర్ వాల్మీకి నరసిం హులు, పెనుకొండ నగర పంచా యితీ చైర్మన్‌ఉమర్ ఫరూక్, వైస్ చైర్మన్ సునీల్ కుమార్, నందిని జయశం కర్‌రె డ్డి, వైకాపా నాయకులు గోపాల్‌రెడ్డి, నారాయణ, వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

### కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలి

## - మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్

శింగనమల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నానిపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్ పేర్కొన్నారు. మంగళ వారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ తెలుగు దేశం పార్టీ నాయకులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు నారా లోకేష్‌లపై చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని, బజారు రౌడీ కంటే అధ్వానంగా మాట్లాడటం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. వెంటనే కొడాలి నాని తన వ్యాఖ్యలు ఉపసంహరించుకుని నారా చంద్రబాబునాయుడుకి, నారా లోకేష్‌కు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరిస్తున్నామని, రాజకీయ బిక్షపెట్టిన చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు. గతాన్ని దృష్టిలో పెట్టుకుని మాట్లాడాలని ఆయన హెచ్చరించారు.

మాసుల్ చంద్రమోహన్

### దళితలను కులం పేరుతో దూషించిన ఎస్ఐని విధులనుంచి తొలగించాలి

అనంతపురం రూరల్, సెప్టెంబర్13ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి గ్రామ దళిత యువకులనుకులం పేరుతో దూషించిన ఎస్ఐ స్రవంత్‌రెడ్డిని వెంటనే విధుల నుంచి తొలగించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముత్యాలప్ప,జేఏసి అధ్యక్షులు ఓబిలేసు,బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, భీమ్‌రావు సామాజిక పేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివ గంగాధర్ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ఓబులరాజు పేర్కొన్నారు.ఎస్ఐ స్రవంతిరెడ్డిని విధుల నుంచి తొలగించాలి డిమాండ్ చేస్తు మంగళవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేచి నిరసన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి గ్రామ దళిత యువకులపై ఎస్ఐ స్రవంతిరెడ్డి మాదిగ నా కొడకల్లారా తమాషా చేస్తున్నారా అంటూ దూషించిడం జరిగిందని ఆమె పైన ఎస్సీ,ఎస్టీ అట్రోసిటీ కేసు నమోదు చేసి ఆమెను విధుల నుంచి తొలగించాలన్నారు.లేనిపక్షంలో తెలంగాణలోని దళిత.గిరిజనులతో కలిసి పెద్ద ఎత్తు ఉద్యమం నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహా నాడునాయకులు ప్రసాద్,వెంకటేష్,నరేష్, విజయ్,రాజగోపాల్, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న మాల మహానాడు నేతలు.

### 14వ డివిజన్‌లో బాదుడే బాదుడు కార్యక్రమం

బాదుడే బాదు

06ATP13.qxd:06ATP13.qxd 14/09/22 10:51 PM Page 1



## విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని డిఇని ఆదేశించిన ఎమ్మెల్యే అనంత

అనంతపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నగర పరిధిలోని 2వ డివిజన్ కల్పనా జోషి కాలనీలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మంగళవారం పర్యటించారు. ఈ నేపథ్యంలో సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు జయలక్ష్మి, కాలని శాఖా కార్యదర్శి ప్రసాద్, స్థానిక ప్రజలతో కలిసి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా కాలనీలో విద్యుత్ స్తంభాలు లేక పోవడంతో కరెంటు లేక రాత్రి సమయాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాత్రి పూట ఇళ్ల నుంచి బయటికి రావాలంటేనే భయా ందోళనకు గురి కావాల్సి వస్తోందని విచారం వ్యక్తం చేశారు. కల్పనా జోషి కాలనీలోని సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ శాఖ డి,ఎఇలతో సెల్ ఫోన్‌లో మాట్లాడి తక్షణం కాలనీకి సరిపడా 4 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి లైట్లను సైతం బిగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శాఖ సహాయ కార్యదర్శిలు రమణ, రేష్మబి, నాయకులు ఆనంద్, లక్ష్మిదేవి, హేమావతి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను వింటున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

## ప్రతి ఇంటా సంక్షేమం - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

యాడికి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

నవరత్నాలతో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పచ్చారుమేకలపల్లి గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి బ్రోచర్లు అందచేస్తూ వివిధ పథకాల ద్వారా అందిన మొత్తాన్ని వివరించారు. అలాగే సమస్యలను ఆలకించారు. ఎస్‌సి కాలనీలో విద్యుత్ స్తంభాలను అడుగగా వెంటనే వేయాలని ట్రాన్స్‌కో ఎఇ రాజారాంను ఆదేశించారు. ముఖ్యంగా గడపగడపకు వెళ్లే క్రమంలో సచివాలయం, వాలంటీర్లు తికమక పెట్టడంతో ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. సమయం ఇచ్చినా తిరిగి గందరగోళం నెలకొనడంతో ఎమ్మెల్యే ఆగ్రహంతో వెంటనే అందరికి నోటీసులు జారీ చేయాలని ఎంపిడిఓ వెంకటేష్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బాలరమేష్‌బాబు, పరిమి చిన్నవెంకటనాయుడు, తలారి నాగేష్, చందన శివ, నాగేంద్రరెడ్డి, చలమారెడ్డి, కొట్టే వెంకటరామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, చితంబరి, తదితరులు పాల్గొన్నారు. మాజీ టిడిపి మండల కన్వీనర్ విజయ నాయుడు ఇంటికి ఎమ్మెల్యే వెళ్లి పలకరించారు. అదేవిధంగా ఓ వైపు కార్యక్రమం జరుగుతుండగా మండల నాయకులు పామిడి రూరల్ సిఐ రామకృష్ణకు ఓ కేసు విషయంలో పట్టించుకోలేదని చెప్పే ప్రయత్నం చేశారు. ఇందుకు సిఐ కూడా తాము చేసేది చేశామని ఏమి చేస్తారో చెప్పండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ నిర్లక్ష్యధోరణికి పోలీసులు బాధ్యులా అంటూ మాటమాట పెరుగుతుండగా పక్కనే వున్న ఇతర నాయకులు సర్దిచెప్పారు.

పథకం ద్వారా అందిన మొత్తాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

## పథకాలు వివరిస్తూ...సమస్యలు ఆలకిస్తూ...ఎమ్మెల్యే కాపు

డి.హిరేహాళ్ సెప్టెంబరు 13 ప్రభాతవార్త

గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ సమస్యలు ఆలకిస్తూ ముందుకు సాగుతూ ప్రజల సమస్యల పరిష్కారంకు పెద్దపీట వేస్తామని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం డి.హిరేహాళ్ మండలం ఓబుళాపురం గ్రామంలో ఆయన మండల వైకాపా కన్వీనర్ వన్నూరుస్వామి, రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి బోజరాజునాయక్ ఆ పార్టీ శ్రేణులతో కలసి రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు పలు విషయాలు వివరించారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు తదితర అంశాలు వివరిస్తూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలతో అన్ని సామాజిక వర్గాల ప్రజలకు మంజూరు చేస్తున్న సంక్ష పథకాలను అధికారులు అమలు పరుస్తున్న విదానాన్ని తెలిపారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందకపోతే సంబందిత అధికారులను సంప్రదించాలని వారు స్పందించకపోతే తమ దృష్టికి తీసుకు రావాలని ఎమ్మెల్యే సూచించారు. పేదలకు పథకాలు అందించడంలో మన ముఖ్యమంత్రి జగనన్నకు ఎవరు సాటిలేరని ఆర్బీకేల ఏర్పాటులో నేడు మన సీఎం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నారని చెప్పారు. ఆయన సంక్షేమంకు మారుపే రని ఆయన గడప గడపకు వెళ్ళి ఎన్నికల ముందు ప్రకటించిన నవరత్నాలతో వైకాపా అర్హులైన నిరుపేదలతో పాటు రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల వారికి చేయూతనిస్తున్నారని ఆయన తెలిపారు. అన్నదాతలకు, చేతి వృత్తులలు, అర్హులకు ఫించన్ల మంజూరు తదితర అంశాలతో పాటు జగనన్న సాగిస్తున్న సుపరిపాలన లాంటి పలు విషయాలను ప్రలకు తెలిపి జగనన్న సుపరి పాలన గిట్టని వారు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవ ద్దని ఆయన ప్రజలకు వివరించారు. ఎందరో బడుగు, బలహీన వర్గాల వారి రాజకీయ ఎదుగుదల కు అనేక పదవులు ఇచ్చి రాజకీ య అస మానతలు తొలగిం చి వారి అభి వృద్ధికి పునాదులు వేశారని ఈ సహ సోపేత నిర్ణయం ఒక్క జగనన్నకే సాధ్యమైందని ఆయన కొనియా డారు. విద్య, వైద్యం అభివృద్ధికి మన సీఎం పెద్దపీటవేసి ఎందరో నిరుపేద విద్యార్థులకు వాటిని అందుబాటులోకి తెచ్చిన ఘనత మన రాష్ట్ర సీఎం ఒక్కడికే సాధ్యమైందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఇన్ ఛార్జ్ ఎంపీడీఓ భాస్కర్‌బాబు, ఏ.ఓ. కిషోర్‌కుమార్‌రెడ్డి, వైకాపా శ్రేణులు రాయదుర్గం శ్రీ కృష్ణయాదవ సంఘం అధ్యక్షులు గొల్ల సురేష్ యాదవ్, సర్పంచులు శ్రీనివాసులురెడ్డి, రద్రేష్, వైకాపా సీనియర్ నాయకులు రహంతుల్లా, సంగాడి జగదీష్, విజయకుమార్‌గౌడు, ధర్మేంద్రగౌడు, కేశవరెడ్డి, సింగాడి మంజు, ఖాశీంపీర, జయరాం, నల్లబండ్ల వన్నూరప్ప, తిప్పేస్వామి, ఇమ్రాన్‌ఖాన్, ప్రకాష్‌రెడ్డి, బసవరాజు, పంపాపతి, గాదిలింగ, గిరీష్, రవి, వడియార్ సిద్దయ్య, విశ్వాస్, ఆంజనేయులు, అంగడి కేశవ, ట్రాక్టర్ మల్లికార్జున, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

గడపగడకు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాపు

## దేవరకొండ రిజర్వాయర్ నిర్మాణం కొరకు భూ సేకరణ రైతులతో చర్చలు

### - చర్చలు విఫలం - రైతులను ఆదుకునే దిశలో చర్యలు చేపడతాం.. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి

ధర్మవరం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి మండలం వెంకటంపల్లి దగ్గర దేవరకొండ రిజర్వాయర్ నిర్మాణం కొరకు రైతుల నుంచి భూ సేకరణకు మంగళవారం, ధర్మవరం ఆర్డిఓ ఆఫీస్‌లో రైతులతో సమావేశం నిర్వహించారు. రైతులను చట్ట పరంగా ఆదుకునే దిశలో చర్యలు చేపడుతామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి, ఆర్డిఓ తిప్పేనాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చెన్నేకొత్తపల్లి మండలంలోని పుల్లేటిపల్లి, వెంకటంపల్లి గ్రామాలలోని పొలములో రిజర్వాయర్ ఏర్పాటుకు సిద్ధం చేసింది తెలిసిందే. వీటికి సంబంధించిన రైతుల భూములు, అసైన్‌మెంట్ భూములను స్వాధీనం పరుచుకునేందుకై అక్కడి రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ రిజర్వాయర్‌కు 822 ఎకరాల 38 సెంట్లకు, సంబంధించి భూమికి, తగిన నగదును చెల్లించేందుకు దాదాపు 65 మంది రైతులతో అధికారులుచర్చలు జరిగాయి. తొలుత ప్రభుత్వం ఒక ఎకరాకు 9 లక్షల 10వేల రూపాయలు ఇస్తున్నందున, అధికారులు తెలియజేస్తే, ఆ మాటకు రైతులు ససేమిరా అంటున్నారు. దాదాపు రెండుగంటలపాటు ఈ చర్చలు కొనసాగాయి. రైతులం దరూ మూకుమ్మడిగా ఇప్పుడున్న భూముల ధరలను ఆధారంగా చేసుకుని ఒక ఎకరాకు 15 లక్షలు చెల్లించాలని అధికారులను, విన్నవించుకున్నారు. రైతులు మాట్లాడుతూ.. పూర్వీకుల నుంచి వచ్చిన మా భూములను మా కుటుంబ జీవనం కోసం, మా పిల్లల చదువు కోసం రేయింబవళ్లు కష్టపడి, ఆ భూమిని నమ్ముకుని జీవిస్తున్నామన్నారు. తీరా రిజర్వాయర్ ఏర్పాటు కోసం మా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, చట్టపరంగా మాకు తగిన న్యాయం చేయాలని పదేపదే కోరడం జరిగింది అన్నారు. రిజర్వాయర్ ఏర్పాటు కోసం తాము సుముఖంగా ఉన్నామని, కాకపోతే డబ్బు చెల్లింపు విషయంలో మరోసారి అధికారులు ప్రభుత్వంతో చర్చించి, మాకు న్యాయం చేసే విధంగా చూడాలని తెలిపారు. మాకు భూముల్లో సాగు చేసుకోవడం తప్పా, వేరే వృత్తి తెలియదని బాధను వ్యక్తం చేశారు. మేము కూడా మా ఎమ్మెల్యేతో మరోసారి మా బాధల ను వినిపించి, ఒక నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రైతులకు అధికారులకుచర్చలు జరిగినా, సఫలం కాకపోవడంతో వారం రోజులు గడువు కోరుతూ రైతులు వెళ్లిపోయారు. ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, ఆర్డిఓలు మాట్లాడుతూ.. చట్టప రంగా చట్టానికి లోబడే తమకు ప్రభుత్వం నిర్ణయాలు తెలుపుతున్నామని, ప్రభుత్వానికి రైతులుగా మీరు సానుకూలతతో సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నేకొత్తపల్లి తహశీల్దార్ అనురాధ, అనంతపురం డిప్యూటీ ఎమ్మార్వో ఇంతియాజ్, సర్పంచు జయరామిరెడ్డి, ఆర్ సరళ, సీనియర్ అసిస్టెంట్ నరేష్‌కుమార్, ఇరిగేషన్ ఇంజినీర్లు తరుణ్‌కుమార్‌రెడ్డి, రవీంద్ర, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికారులు

## వేదావతి వరద బాధితులను ఆదుకోండి - మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

బొమ్మనహాళ్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయం నుంచి మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు టీడీపీ నాయకులు, కార్యకర్తలతో భారీగా ర్యాలీగా తహశీల్దారు కార్యాలయం వద్దకు వచ్చి తహశీల్దారు శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు విలకర్లతో మాట్లాడుతూ.. గత 100 సంవత్సరాల నుంచి లేని వర్షపాతం ఆగస్టు నెలలో నమోదైందని, ఆ వర్షానికి బిటిపి ప్రాజెక్టు నుంచి వేదావతి హగరికి నీటిని విడుదల చేశారని, ఆ వర్షపు నీటితోపాటు భారీ వర్షాలు రావడం వల్ల వేలాది ఎకరాల్లో సాగు చేసిన పంటలు పత్తి, మిరప, టమోటా, మొక్కజొన్న, వేరుశనగ, వరిపంటలు సైతం పూర్తిగా నీట మునిగి రైతులు భారీగా నష్టపోయారని కనీసం అధికారులు గ్రామాలకు వెళ్లి నష్టాన్ని అంచనా వేయలేదని ఇప్పటికైనా అధికారులు మానవతా దృక్పథంతో గ్రామాల్లోకి వెళ్లి పంట నష్ట నమోదు చేసుకుని అంచనా వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు టీడీపీ మండల కన్వీనర్ బలరామిరెడ్డి, రాష్ట్ర యువరైతు ఉపాధ్యక్షులు కేశవరెడ్డి, రాయదుర్గం నియోజకవర్గం రైతు యువ అధ్యక్షులు ఎర్ర గుంట్ల వెంకటేషులు, మండల యువరైతు అధ్యక్షులు రాము, క్లస్టర్ ఇన్‌చార్జ్ ధనుంజయ, మాజీ మండల కన్వీనర్లు చలపతి, జగన్నాథ్‌రెడ్డి, టీడీపీ నాయకులు అప్పారావు, తిమ్మరాజు, ఎల్‌బి నగర్ మోహన్, కొత్తపల్లి మల్లికార్జున, మహేంద్ర, సంగప్ప, ఆనంద్, దిలీప్, పయ్యావుల బాబు, పయ్యావుల హను మంతప్ప, కొల్లాపురం బాబు, మల్లికార్జున, హరేసముద్రం తిప్పేస్వామి, ఉద్దేహాళ్ నవీన్, దుర్గా ప్రసాద్, మురళీ, ప్రభు, గోవిందు, ఉంతకల్లు సులేమాన్, ఉప్పరహాల్ నాగ రాజు, ఉద్దేహాళ్ నాగరాజు, గ్యాస్‌గో విందు, ఎల్ఐసి శీనా, వీరితోపాటు టీడీపీ కుటుంబ సభ్యులు భారీగా పాల్గొన్నారు.

తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న మాజీ మంత్రి కాలవ

## సంక్షేమ పథకాలే పేద ప్రజల వరాలు

రాయదుర్గంటౌన్, సెప్టెంబర్ 13 ( ప్రభాతవార్త)

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు వరాలని, తమకు అన్ని విధాలుగా ఆదుకుంటున్నాయని, సంక్షేమ ఫలాలే మాకు ఆరో ప్రాణమని, ఆంధ్ర రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి లాంటి ముఖ్యమంత్రి మరో 30 ఏళ్ల తరకు సీయంగానే కొనసాగాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారంటూ ప్రభుత్వ విప్, వైఎస్ ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 11వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పోరాళ్ల శిల్ప లకు ఇతర నాయకులకు, అడుగడుగునా ప్రతి గడపగడప నుంచి ప్రజలు ఆప్యాయంగా పలకరిస్తూ చిరునవ్వుతో బ్రహ్మర థం పట్టారు. ప్రజలు అన్ని విధాలుగా సంతోషంగా ఉన్నారని, ప్రతి ఇంటికి సంక్షుమ పథకాల రూపంలో లక్షలలో లబ్ధి పొందామంటూ , పెన్షన్ రూపం లో అవ్వ తాతలకు ఉదయం 6 గంటలకు వాలంటీర్ వ్యవస్థ సాయంతో తలుపు తట్టి మరీ ఇస్తున్నారని, అదే విధంగా ప్రత్యేకించి అమ్మ ఒడి లాంటి సంక్షేమ పథకాలతో చదువుకునే పిల్ల భవిష్యత్తు మార్చేటువంటి సంక్షేమ పథకాలు తెచ్చి పెట్టారని, ఇలాంటి సీయం ప్రజలకు ఎంతో అవసరమంటూ ప్రజలు గర్వంగా చెప్పుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాబోయే రోజులలో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రిగా అధికారంలోకి వస్తే అన్ని రకాల సంక్షేమ పథకాలు అందరికి వర్తిస్తాయంటూ.. ఒక వేళ తెలుగుదేశం పార్టీకి సపోర్ట్ చేస్తే చాలా నష్టపోతా రమేనే అభిప్రయాం, కుల మతా లకు అతీతంగా పార్టీ, రాజకీయాల చూడకుండా అందరికి న్యాయం జరుగుతుందనే ప్రజల్లో భాగా నాటుకుపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ పొరాళ్ళ శిల్ప, వైసీపీ నాయకులు మాధవరెడ్డి, గుమ్మగట్ట మండల జెడ్పిటిసి పిఎస్. మహేష్, రాయదుర్గం టౌన్ కన్వీనర్ ముస్తాక్, రెండవ వార్డు ఇంచార్జ్ పోరాళ్ల శివ, కౌన్సిలర్లు గౌని లావణ్య, పదవ వార్డు ఇంచార్జ్ ఏటూరి మహేష్, కౌన్సిలర్లు ఏటూరి అనిత, శ్రీలక్ష్మీ, బషిర్, స్టోర్ డీలర్ అధ్యక్షులు మేకల శ్రీనివాసులు, వైసీపీ కార్యకర్తలు నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

గడపగడప కార్యక్రమంలో ప్రభుత్వ విప్

## యువత మత్తు వదిలిద్దాం

### - పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల వాడకాన్ని నిరసిస్తూ కార్యక్రమాలు చేపడుదాం - జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

యువతలో రోజురోజుకూ పెరుగుతున్న మత్తు జాఢ్యాన్ని వదిలించేందుకు కృషి చేస్దామని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ పిలుపునిచ్చారు. జిల్లాలో మత్తు పదార్థాల వాడకాన్ని నిరసిస్తూ పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. మత్తు పదార్థాల వాడకానికి వ్యతిరేకంగా అధికారులు చేపట్టే కార్యక్రమాల్లో తాను వ్యక్తిగతంగా పాల్గొంటానన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో తన ఛాంబర్‌లో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ జిల్లా స్థాయి నషా ముక్త్ అభియాన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి కళాశాలలోనూ విద్యార్థులు, తల్లిదండ్రులు, యాజమాన్యాల ప్రతినిధులతో కమిటీలు ఏర్పాటు చేసి మత్తుపై క్షేత్ర స్థాయిలో పోరాటం చేయనున్నామన్నారు. పాఠశాల స్థాయి విద్యార్థులు, కళాశాల స్థాయి విద్యార్థులలో మానసిక పరిపక్వత, మత్తు పదార్థాల వాడకం వేరువేరుగా ఉంటున్నాయన్నారు. అందుకు తగ్గట్టుగానే కళాశాలలకు, పాఠశాలలకు వేరువేరుగా కార్యచరణ రూపొందించాలన్నారు. డివిజన్ స్థాయిలో, మునిసిపాలిటీలలో నషా ముక్త్ అభియాన్ కమిటీలు ఏర్పాటు చేయాలని వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్‌ను ఆదేశించారు. మత్తుకు బానిసైన వారి చికిత్సకు అవసరమైన సాధారణ మందులు, పలు ఆరోగ్య ఇబ్బందు లున్న వారికి అవసరమయ్యే ప్రత్యేక ఔషధాలు అందు బాటులో ఉంచాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమశాఖ ఏడి రసూల్, డిఇఓ శామ్యూల్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.రామస్వామి, ఇంటర్మీడియెట్ బోర్డు ఆర్ఐఓ సురేష్ బాబు, డివిఈఓ వెంకట రమణ నాయక్, ఏపిఆర్‌ఓ ఓం ప్రకాష్‌రెడ్డి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రతినిధి పద్మజ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జెసి కేతన్‌గార్గ్

## బడుగు బలహీన వర్గాల సంక్షేమం వైసీపీతోనే సాధ్యం

### - జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాలు, మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడేళ్ల పాలనలోనే అనేక పథకాలు తీసుకొచ్చిన ఘనతను సాధించారని, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలకు యువతుల వివాహం కోసం సాయం అందిస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేయనున్న వైఎస్ఆర్ కళ్యాణ మస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా ప్రవేశ పెట్టడాన్ని హర్షిస్తూ మహానేత వైఎస్ఆర్ విగ్రహానికి మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర ఉర్దు అకాడమిచైర్మన్ నదీమ్ అహ్మద్, రాష్ట్ర రజకాభివృద్ధిసంస్థ చైర్మన్ మీసాల రంగన్న, రాష్ట్ర నాటక అకాడమిచైర్మన్ హరిత, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖితతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను వారు కొనియాడారు.

వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

### - జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని సంరక్షణలో ప్రజలందరు భాగస్వాములు కావాలి జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ.అడిసినల్ ఎస్పీ హను మంతప్ప అన్నారు.మంగళవారం బుక్కరాయసముద్రం మండల పరిధిలోని శిద్దరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జగన న్న పచ్చతోరణం కార్యక్రమం జడ్పిటిసీ నీలం భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు పర్యావరణంలో జరుగుచున్న మార్పులకు అనుగుణంగా మన భవిష్యత్తును తీర్చిదిద్దుకొనే బాధ్యత మనం దరి మీదఉందన్నారు. ప్రకృతిని మనం కాపాడుకోగలిగితే మన భవిష్యత్ తరాలకు మనం మంచి చేసిన వాళ్ళం అవుతామన్నారు.మనిషి యెక్క జీవ నాధారం మొత్తం ప్రకృతి సహాయంతోనే ముందుకు సాగుతుంది.మన జిల్లా ఎడారి కాకుండ ఉండాలంటే బట్టలు ఇతర అవసరాలకు ఉపయోగించే వస్తువులన్ని కూడ చెట్లనుండి వస్తాయని విద్యార్థులకు తెలియజేశారు. జడ్పిటీసీ నీలం భాస్కర్ మాట్లడుతు అన్ని సీజల్లోనూ వర్షాలు సమృద్ధిగా పడాల న్నా,జిల్లాను ఎడారి కాకుండ మనం కాపాడుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు చెట్లను నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకు ందాం. అనంతరం బుక్కరాయ సముద్రం మండలంలో ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి అందులో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత ఉపాధ్యాయులు విద్యార్థులు బాధ్యత తీసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపిపి సునీత, ఎంపిడిఓ తేజోత్స్న,వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు పెద్దకొండయ్య, సిఐ రాము, లక్ష్మినారాయణ, బయపరెడ్డి, సర్పంచు కొండ, జగదీశ్వర్‌రెడ్డి, వెంకట కొండారెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితిరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న జడ్పిచైర్మన్ బోయగిరిజమ్మ,ప్రజా ప్రతినిధులు

## పాఠశాల రూపురేఖలు మార్చడమే నాడు-నేడు లక్ష్యం - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

పాఠశాలల రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా నాడు-నేడు కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని శ్రీకృష్ణదేవరాయ హైస్కూల్‌లో జరుగుతున్న నాడు-నేడు సెకండ్ ఫేస్ పనులకు మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్యలతో కలిసి మంగళవారం పనులను పరిశీలిచారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణదేవరాయ హైస్కూల్‌లో రూ.60లక్షల వ్యయంతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. త్వరితగతిన పనులు నాణ్యతతో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని భరసా కల్పించారు. జగనన్న మీకు అమ్మఒడి స్కూల్ బ్యాగ్, పుస్తకాలు, స్కూల్ యూనిఫారం వంటివి అందిస్తున్నారని బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కమల్ భూషణ్, వైఎస్ఆర్ సిపి నాయకులు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మేయర్ వసీం

## ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందించాలి - ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

కదిరి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా కదిరి మున్సిపాలిటిలోని మసానంపేట సచివాలయ పరిధిలోని మదనపల్లిరోడ్డు, హైపర్‌మార్టు, మేకలమాహబూబ్‌బాషవీది, అరవగుడిసెలు, మేదరవీది, పైల్వాన్ అమీర్‌వీదులలో మంగళవారం ఎమ్మెల్యే గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపను ఆయన సందర్శించి ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రభుత్వం నుండి అర్హత కలిగి ఉన్న లబ్ధిదారులకు సంక్షేమ పథకాల మంజూరుపై అడిగి తెలుసుకున్నారు. అస్లాంబాష అనే లబ్ధిదారునికి హౌసింగ్ బిల్లులు మంజూరు కాలేదని ఆయన దృష్టికి తీసుకురాగా హౌసింగ్ ఇంజనీర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. వాటర్ పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని వార్డు ప్రజలు కోరగా ఎస్టిమేట్ సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులకు తెలియచేశారు. సిమెంట్ కాంక్రీట్ రోడ్లు, సిమెంటు కల్వర్టులు వేయించాలని కోరగా వాటిని కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. శిథిలవస్థలో ఉన్న విద్యుత్ స్థంబాలను మార్చాలని అడగగా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే మార్చాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం 12వ వార్డు కౌన్సిలర్ ఖాసీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఇంటి గడపకు అందించడమే తమ ముందున్న లక్ష్యం అన్నారు. 